డిసెంబర్ 31లోగా నీళ్లిస్తాం

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి
- కోనాయిమాకుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనుల పరిశీలన

గీసుగొండ, నవంబర్ 11 : డిసెంబర్ 31వ తేదీలోగా కోనాయిమాకుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు పూర్తిచేసి, రైతులకు సాగునీరు అందిస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కోనాయిమాకులలో గ్రంథాలయ శాఖ కార్యాలయంతోపాటు పైపులైన్ పనులను ప్రారంభించారు. కోనాయిమాకుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు నిర్మాణంపై అధికారులతో సమీక్షించారు. ప్రాజెక్టులో కొనసాగుతున్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎస్సారెస్పీ మెయిన్ కెనాల్‌పై మొదటి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఇదేనని ఈ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలన్నారు. వచ్చేనెల 31లోగా ప్రాజెక్టు పనులను పూర్తి చేసి గీసుగొండ, సంగెం, దుగ్గొండి మండలాల్లోని 14 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. మనుగొండ నర్సింహుల చెరువుల కట్టను మరమ్మతులు చేయాలని సూచించారు. కాగా, కోనాయిమాకుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు గ్రావిటీ కెనాల్‌ను ఆసంపూర్తిగా తవ్వి వదిలేయగా ఏటా వరద నీటితో పంటంతా కొట్టుకుపోయి తీవ్రంగా నష్టం జరిగిందని రైతు కిషన్‌రావు ఎమ్మెల్యేకు తన గోడు వెళ్లబోసుకున్నాడు. అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవటం లేదని తెలిపాడు. 'నీ పని అధికారులకు చెప్పు వాళ్లు చేస్తారు' అంటూ ఎమ్మెల్యే వెళ్లిపోయారు. తహసీల్దార్ రియాజుద్దీన్, ఏఎస్ఈ జగదీశ్వర్, ఈఈ సుదర్శన్‌రావు, డీఈ రామకృష్ణ, ఏఈ కిరణ్మయి, ఆర్ఐ సాంబయ్య, మాజీ ఎంపీపీ సొజన్య, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, కొమురారెడ్డి పాల్గొన్నారు.

కోనాయిమాకుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సందర్శించి అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

'ప్రజావాణి'కి 95 దరఖాస్తులు

దరఖాస్తులు స్వీకరించి కలెక్టర్ సత్యశారద

ఖిలావరంగల్, నవంబర్ 11: వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి 95 దరఖాస్తులు వచ్చాయి. అందులో ఎక్కువగా రెవెన్యూశాఖకు చెందినవి 45, ఉపాధి శాఖకు చెందినవి 10 ఉన్నాయి. రెడ్లవాడకు చెందిన నారబోయిన ఎల్లయ్యకు భూమి కౌలుకు ఇచ్చి హైదరాబాద్‌కు వలస వెళ్లగా, తనకు తెలియకుండా తహసీల్దార్ పట్టా పాస్‌బుక్ జారీ చేశారని బైకాని సోమయ్య ఫిర్యాదు చేశాడు. ఐదున్నర ఎకరాల్లో 2.20 ఎకరాలు పట్టా చేసుకున్నట్లు తెలిపారు. అక్రమంగా చేసుకున్న పట్టాను రద్దు చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలని వినతిపత్రంలో కోరాడు. కేజీబీవీల్లో నూతన టీచర్లు, నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించాలని ఏబీఎస్ఎఫ్, బీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బోట్ల నరేశ్, రాజేందర్ వినతిపత్రం ఇచ్చారు. సరిపడ స్టాఫ్ లేక సిలబస్ పూర్తి కాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. నాన్ టీచింగ్ స్టాఫ్ లేకపోవడంతో పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటున్నాయని తెలిపారు. కూతురి వైద్య ఖర్చుల కోసం తన ఇంటిని అమ్ముకునే ప్రయత్నం చేస్తే కుమారుడు అడ్డుపడుతున్నాడని ఖిలావరంగల్‌కు చెందిన ప్రసాద్, రాణి దంపతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కూతురు రసజ్ఞ కొన్నేళ్లుగా మంచానికే పరిమితమైనట్లు పేర్కొన్నారు. కొడుకును పిలిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజావాణి'కి వచ్చే దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించి ప్రజలకు ప్రభుత్వం మీద నమ్మకాన్ని పెంచేలా కృషి చేయాలన్నారు. ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, డీఆర్డీవో కౌసల్యాదేవి, జడ్పీ సీఈవో రాంరెడ్డి పాల్గొన్నారు.

న్యాయం చేయాలని కలెక్టర్ సత్యశారదను వేడుకుంటున్న బాధితులు

కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి

గ్రీవెన్స్‌లో కమిషనర్‌కు బాధితుల వినతులు

వరంగల్: కనీస వసతులు కల్పించాలని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేకు వివిధ కాలనీల ప్రజలు విన్నవించారు. సోమవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో గ్రీవెన్స్‌లో కమిషనర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. 40వ డివిజన్‌లోని ముకుంద కాలనీలో పార్కును అభివృద్ధి చేయాలని కార్పొరేటర్ మరుపల్ల రవి కమిషనర్‌కు విన్నవించారు. 1,800 గజాల స్థలంలో పార్కును అభివృద్ధి చేయడంతో పాటు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని, వీధి దీపాలు అమర్చాలని కోరారు. 41వ డివిజన్ విశ్వనాథ కాలనీలో కోతుల బెడదపై కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. గవిచర్ల క్రాస్ రోడ్డులోని రుద్రమనగర్, పోలీస్ కాలనీలో తాగునీటి సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నామని, నల్లా కనెక్షన్లు ఇప్పించాలని, స్వచ్ఛ ఆటో సౌకర్యం కల్పించాలని, వీధి దీపాలు అమర్చాలని కాలనీ వాసులు కోరారు. జాన్‌పీరీలు ఆదర్శనగర్‌లో మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని కాలనీవాసులు, 10వ డివిజన్ పద్మాక్షి కాలనీలో రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కాలనీ అభివృద్ధి కమిటీ వినతిపత్రం అందజేశారు. శ్రీదేవి ఏషియన్ మాల్ సందులో ప్రభుత్వ భూమిని ఆక్రమించి దేవిక ఆస్పత్రి నిర్మిస్తున్నారని, టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని కార్పొరేటర్ రావుల కోమల ఫిర్యాదు చేశారు. గ్రీవెన్స్‌లో 67 వినతులు వచ్చాయి. టౌన్‌ప్లానింగ్ విభాగానికి 35, ఇంజినీరింగ్ విభాగం 7, ప్రజారోగ్య విభాగం 7, పన్నుల విభాగం 9, తాగునీటి సరఫరాపై 9 వినతులు వచ్చాయి. ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్‌వో రాజారెడ్డి, ఎంహెచ్‌వో రాజేశ్, హెచ్‌వో రమేశ్ పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

ఎల్ఆర్ఎస్ ప్రక్రియపై కమిషనర్ అసంతృప్తి

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనపై కమిషనర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కౌన్సిల్ హాల్‌లో ఎల్ఆర్ఎస్, శానిటేషన్‌పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేల సంఖ్యలో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఎప్పటికి క్లియర్ చేస్తారని ప్రశ్నించారు. పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. గ్రేటర్‌లో శానిటేషన్ వ్యవస్థపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, మెరుగైన సేవలు అందించాలన్నారు.

బాధిత కుటుంబాలకు 'పరుపాటి' చేయూత

రాయపర్తి, నవంబర్ 11: బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి గులాబీ శ్రేణులతో కలిసి సోమవా మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఇటీవల మృతిచెందిన పలువురి కుటుంబాలను పరామర్శించి చేయూతనందించారు. పెరికవేడుకు చెందిన నల్ల వెంకన్న భార్య నల్ల కలమ్మ, సుతారి లక్ష్మీకాంత్ భార్య యశోద కుటుంబాలను పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి 150 కిలోల బియ్యంతో పాటు ఐదు కిలోల నూనె నిత్యావసర సరుకులు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న మహ్మద్‌చాంద్‌బీకి వైద్య ఖర్చులు అందజేశారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి, మండల నాయకులు నయీం, కుమార్, మధు, రాజునాయక్, రాజబాబు, మహేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, వీరస్వామి, సమ్మయ్య, భాషబోయిన సుధాకర్, సంపత్, యాకయ్య, రఫీ పాల్గొన్నారు.


మృతుల కుటుంబాలకు నిత్యావసరాలను అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

GENERAL NOTICE

It is to bring the notice of general public that the House property bearing H.No. 3-816 (Old) correspondent to its New GWMC H.No. 3-13-120, measuring to an extent of 400.00 Sq.yards, situated at Kumarpally, Hanamkonda District, within the following boundaries, East: House of Md. Gouse, West: House of Kotagiri Jagan, North: Land of Syedani Begum, South: Kumarpally Road is belongs to my clients Samdani Begum, W/o. Late Saru Khan and her other family members, in this regard a civil suit for partition and separate possession was filed vide O.S.No. 1889 of 2022 on the file of Hon'ble IV Addl. Junior Civil Judge, at Hanamkonda, in the said suit the Hon'ble Court passed a Preliminary Decree and Judgment, Dt: 28-08-2024 infavour of Samdani Begum declaring her 1/10th share in the above mentioned property by declaring the Registered Document Nos. 5263/2016, 5265/2016, 5264/2016, 6430/2016, 396/1982, 262/1996 and 886/1996 as null and void and not binding on Samdani Begum. Hence, it is cautioned to the general public not to enter any sale transaction/agreement with regard to the said house property. If any such transaction created the same will be at own peril and the said transaction will be treated as null and void in the Court of law. Hence this notice.

MOHAMMED AZAM, ANEES FATHIMA, M.K. TANVEERUDDIN, MOHAMMED AKRAM SHAREEF, Advocates
H.No. 11-23-1419/1, Deshaipet Road, Warangal, **Cell: 8801177977.**

వేర్వేరుచోట్ల ఇద్దరి అదృశ్యం

గిర్మాజీపేట, నవంబర్ 11: మండిబజార్ నిజాంపురకాలనీలో నివసిస్తున్న ఎండీ ఖాజామియా అదృశ్యమైనట్లు ఇంతెజార్ గంజ్ సీఐ ఎంఏ షుకూర్ తెలిపారు. ఆదివారం సాయంత్రం ఖాజామియా పెరుగు తెచ్చుకుంటానని బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. కాగా, గిర్మాజీపేట మార్కండేయ గుడి వద్ద నివసిస్తున్న అడ్డగట్ల వెంకటేశ్వర్లు ఈనెల 5న రాత్రి 8గంటలకు ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదు. దీంతో కుమారుడు రాజా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

యాదగిరి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న రైతు సంఘాల నాయకులు

యాదగిరి ఆచార్యకు ఘన నివాళి

వరంగల్ చౌరస్తా, నవంబర్ 11: ఆర్థిక, సామాజిక విశ్లేషకులు, రైతు పక్షపాతి ఆచార్య మరింగంటి యాదగిరి మరణం కర్షక లోకానికి తీరని లోటు అని అఖిల భారత రైతు సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేశ్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రాచర్ల బాలరాజు అన్నారు. సోమవారం ఓంకార్ భవన్‌లో ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎండీ ఇస్మాయిల్ అధ్యక్షతన సంతాపసభలో రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొని చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆయన రైతు ఉద్యమాలకు అందించిన స్ఫూర్తి, మార్కెట్ దోపిడీ నివారణకు సూచించిన మార్గాలను గుర్తు చేసుకున్నారు. రైతు, కార్మిక సంఘాల ప్రతినిధులు నర్ర ప్రతాప్, కన్నం వెంకన్న, సుంచు జగదీశ్వర్, ఐతం నగేశ్, ఇనుముల కృష్ణ, ఉడుత గణేష్, గజ్జల రాజు, సంతోష్, కొమురయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

వర్ధన్నపేట, నవంబర్ 11: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య తెలిపారు. వర్ధన్నపేట-కొత్తపల్లి రోడ్డుకు ఇరువైపులా దట్టంగా పెరిగిన చెట్లను పోలీసులు సోమవారం తొలగించారు. ఎస్సై మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెరగడంతో మూల మలుపుల వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. దీంతో రోడ్డు పక్కనున్న చెట్లను తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా, వర్ధన్నపేట జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏసీపీ అంబటి నర్సయ్య మాట్లాడారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ అడిగితే చెప్పొద్దని సూచించారు. ఎస్సై రాజు పాల్గొన్నారు.

రోడ్డు పక్కనున్న చెట్లను తొలగిస్తున్న పోలీసులు

పద్మశాలీ పరపతి సంఘం నూతన కమిటీ ఎన్నిక

కాశీబుగ్గ, నవంబర్ 11: నగరంలోని కాశీబుగ్గ పద్మశాలీ పరపతి సంఘం నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం పద్మానగర్‌లోని మార్కండేయ భవనంలో సమావేశం నిర్వహించారు. నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మామిడి ఈశ్వరయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కుసుమ సారంగపాణి, ప్రధాన కార్యదర్శిగా దూడం అనిల్, కోశాధికారిగా వడ్డేపల్లి శ్రీనివాస్, గడ్డం రమేశ్, గౌరవ అధ్యక్షుడిగా గుండేటి నరేంద్రకుమార్, సహాయ కార్యదర్శిగా పిట్టల శివకృష్ణ, ఆర్గనైజర్స్ ఆడెపు సాంబయ్య, కోట చిన్న సారంగపాణి, బొప్పరాతి శ్రవన్, జోగు శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులుగా జంగం సదానందం, కుసుమ ఉపేందర్, హరికృష్ణ, మార్త భాస్కర్, కోట సతీష్, భాస్కర్, మాటేటి ఆదిత్యసాయి, బొప్పరాతి నగేశ్, గౌరవ సలహాదారులుగా గోనె జగదీశ్వర్, బైరి రఘుపతి, పిట్టల ఉపేందర్, గంజి సాంబయ్య, మాటేటి అశోక్‌కుమార్, కూరపాటి మోహన్, ములుక సురేశ్ ప్రమాణ స్వీకారం చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు ఈశ్వరయ్య

సర్వేకు సహకరించాలి

కరీమాబాద్, నవంబర్ 11: ప్రజలు సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలని 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలో కొనసాగుతున్న సర్వేను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలుకు ఈ సర్వే దోహదపడుతుందన్నారు.

సర్వేలో పాల్గొన్న కార్పొరేటర్ పల్లం పద్మ, సిబ్బంది

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, the undersigned **MANORANJAN POLALA, S/o. POLALA THIRUPATHI REDDY,** R/o. H.No. 1-7-1229, Advocates Colony, Road No. 3, Hanamkonda, Hanumakonda District - 506001, TG, India, have changed my name to **POLALA MANORANJAN REDDY** and solemnly declare.
NTW-000

CHANGE OF NAME

I, **MADI SRILATHA W/o MADIREDDY RAMCHANDRA REDDY** (Old Name) R/o. H.No. 1-9-735/2, Postal Colony, Subedari, Hanamkonda, Hanumakonda Dist. TG, India, I have changed my name from **MADI SRILATHA** to **EDUNOORI JYOTHI.**
NTW-000

CHANGE OF NAME

I, the undersigned **SRUJANA POLALA, W/o. POLALA MANORANJAN,** R/o. H.No. 1-7-1229, Advocates Colony, Road No. 3, Hanamkonda, Hanumakonda District - 506001, TG, India, have changed my name to **POLALA SRUJANA REDDY** and solemnly declare.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

కుటుంబ సర్వేపత్రాలను మార్చాలి

ఖిలావరంగల్, నవంబర్ 11: సమగ్ర కుటుంబ సర్వేలో 21 రకాల దివ్యాంగాల కోడ్ లేనందున ముద్రించిన పత్రాలను మార్చాలని నవ తెలంగాణ దివ్యాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ అజీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు మెయిల్, వాట్సాప్ ద్వారా వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్‌కు విన్నవించారు. సర్వే పత్రంలోని కాలం 13లో కోడ్ నింపేదుకు సూచనల పేరుతో ప్రత్యేక హ్యాండ్‌బుక్ ఇచ్చారని, ఈ వివరాలు ఉన్నప్పటికీ వికలాంగుల వివరాలు మాత్రం సమగ్రంగా లేవని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేలో దివ్యాంగులను విస్మరించడం దురదృష్టకరమని విమర్శించారు.

నేటి నుంచి చింతలపల్లి రైల్వేగేట్ బంద్

సంగెం, నవంబర్ 11: మండలంలోని చింతలపల్లి రైల్వే గేట్‌ను మరమ్మతుల వల్ల మంగళవారం నుంచి ఈ నెల 16 వరకు బంద్ చేస్తున్నట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు రోజుల పాటు ఈ గేట్ నుంచి రాకపోకలను నిలిపివేసినట్లు పేర్కొన్నారు. ప్రయాణికులు శాయంపేట, ఎల్గార్‌రంగంపేట గేట్‌ల ద్వారా వెళ్లాలని దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాణికులు సహకరించాలని వారు కోరారు.

సకాలంలో వేతనాలు ఇవ్వాలి

గిర్మాజీపేట, నవంబర్ 11: జిల్లాలో నూతనంగా డీఎస్సీ-2024 ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు ఎంప్లాయ్ ఐడీని కేటాయించి, సకాలంలో వేతనాలు ఇప్పించాలని టీఎస్‌టీయూఎఫ్ సంఘ సభ్యుడు ఏటీవో పరంజ్యోతికి వినతిపత్రం అందించారు. టీఎస్‌టీయూఎఫ్ ప్రధాన కార్యదర్శి సుజన్‌ప్రసాద్‌రావు, జిల్లా కార్యదర్శి నామోజు శ్రీనివాస్, ఎండీ షకీల్ పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

- అదనపు కలెక్టర్ విజయలక్ష్మి
- రాయపర్తిలో గురుకుల జోనల్ క్రీడోత్సవాలు ప్రారంభం

రాయపర్తి, నవంబర్ 11: క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల ఆవరణలో తెలంగాణ స్టేట్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ నేతృత్వంలో పదో జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ 2024-25ను మల్టీ జోనల్-1 ఆఫీసర్ కాంపాటి అలివేలుతో కలిసి ఆమె ప్రారంభించారు. వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన 14 బాలికల గురుకులాల్లోని 1,190 మంది క్రీడాకారిణులు తలపడుతున్న క్రీడోత్సవాలను క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ క్రీడాస్ఫూర్తితో ఆటల పోటీల్లో పాల్గొనాలని సూచించారు. ఈ నెల 14 వరకు జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్‌ను విజయంతానికి జోన్ పరిధిలోని డీసీఓలు, గురుకులాల యాజమాన్యాలు, బోధన, బోధనేతర సిబ్బంది, పీడీలు, పీఈటీలు కృషి చేయాలని కోరారు. క్రీడా ప్రారంభోత్సవాల సందర్భంగా గురుకుల విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, సామూహిక నృత్యాలు, మార్చ్‌ఫాస్ట్ ఆకట్టుకున్నాయి. తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, వరంగల్, హనుమకొండ డీసీఓలు పోతుల అపర్ణ, దాసరి ఉమామహేశ్వరి, ప్రిన్సిపాల్స్ సముద్రాల సరిత, రాయరాకుల సమ్మయ్య, కలమ్మ, ప్రభావతి, రమ్యసుధ, లీల, జ్యోతి, సృజన, కల్పన పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అదనపు కలెక్టర్

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఖిలావరంగల్, నవంబర్ 11: అధికారులపై దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గజ్జెల రాంకిషన్, ప్రధాన కార్యదర్శి గాజె వేణుగోపాల్ ప్రభుత్వాన్ని కోరారు. విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్, కేడీఏ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డిపై రైతుల పేరు మీద దాడి ఘటను టీఎన్జీవోస్ త్రీవంగా ఖండిస్తుందని తెలిపారు. దోషులు ఎంతటి వారైనా చర్యలు తీసుకొని ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం హేమమైన చర్యగా పేర్కొన్నారు.

నేడు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన

పోచమ్మమైదాన్: విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్, కొడంగల్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డిపై సోమవారం జరిగిన దాడిని ఖండిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర తహసీల్దార్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఎండీ ఇక్బాల్, బండి నాగేశ్వర్‌రావు, కే విక్రమ్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దాడికి నిరసనగా ఈ నెల 12న మంగళవారం ఉద్యోగులందరూ నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన వ్యక్తం చేస్తారని పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని చట్టపరంగా శిక్షించచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

కఠినంగా శిక్షించాలి

గీసుగొండ, నవంబర్ 11 : వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో కలెక్టర్, అదనపు కలెక్టర్ , రెవెన్యూ అధికారులపై దాడికి పాల్పడిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు (గీసుగొండ తహసీల్దార్) మహ్మద్ రీయాజుద్దీన్ సోమవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీ భూసేకరణ ప్రక్రియలో భాగంగా గ్రామ సభకు వెళ్లిన అధికారులపై దాడి చేయడం దారుణమని, ప్రభుత్వం అధికారులకు రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలన్నారు. ప్రభుత్వం అధికారులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

జీపీ కార్యదర్శుల ఫోరం ఖండన

పర్వతగిరి, నవంబర్ 11: విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ ఐఏఎస్‌ను కొందరు రైతుల పేరుతో దాడి చేయడం సరికాదని జీపీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ యాకూబ్‌నాయక్ ఒక ప్రకటనలో సోమవారం ఖండించారు. దోషులు ఎంతటి వారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలన్నారు. ప్రజాసేవలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్యదర్శుల ఫోరం జిల్లా కార్యదర్శి సదానందం, కోశాదికారి ఆకుల పృథ్వీరాజ్, అసోసియేట్ అధ్యక్షుడు పోలు రాజేంద్రప్రసాద్ ఖండించారు. వికారాబాద్ కలెక్టర్ మీద జరిగిన దాడిపై వరంగల్ జిల్లా ట్రెంగా అధ్యక్షుడు బీ కన్నా ఒక ప్రకటనలో ఖండించారు. దాడి సరైనది కాదని పేర్కొన్నారు. ట్రెంగా జాయింట్ కార్యదర్శి కృష్ణస్వామి, కోశాధికారి అశోక్, పిట్టల సాంబయ్య, నరేందర్, రాంబాబు ఒక ప్రకటనలో ఖండించారు.

ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించాలి

చెన్నారావుపేట, నవంబర్ 11: మండల కేంద్రంలోని ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని సోమవారం మండల తహసీల్దార్ ఫణికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తప్పుడు రికార్డులు సృష్టించి ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని తెలిపారు. నర్సంపేట-నెక్కొండ ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న ప్రభుత్వ తాగునీటి బావిని, స్థలాన్ని సదరు వ్యక్తి క్రమించి ప్రహరీ నిర్మించుకున్నాడని, వారి నుంచి ప్రభుత్వభూమిని రక్షించి ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మండల నాయకులు కన్నం వెంకన్న పాల్గొన్నారు.

తహసీల్దార్ ఫణికుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంసీపీఐ నాయకులు

గుర్తుతెలియని వ్యక్తి మృతి

గిర్మాజీపేట, నవంబర్ 11: దేశాయిపేటలోని మద్దెలకుంట కల్వర్టు పక్కనున్న కుంటలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం సోమవారం లభ్యమైనట్లు ఇంతెజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ సీఐ ఎంఏ షుకూర్ తెలిపారు. కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీకి తరలించి భద్రపరిచి విచారణ చేపడుతున్నామని పేర్కొన్నారు. మృతదేహాన్ని గుర్తించినవారు పోలీస్‌స్టేషన్ 87126 85007, 8712685118 నంబర్లలో సంప్రదించాలని సీఐ కోరారు.

నియామకపత్రాల అందజేత

గిర్మాజీపేట, నవంబర్ 11: రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రాతిపదికన ఇద్దరు పల్లెద వాఖాన వైద్యులు, 13 మంది స్టాఫ్‌నర్సుల